ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

● ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



గోవాడలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయాలన్న ధ్యేయంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు. గోవాడ, నర్సయ్యపేట సచివాలయాల్లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామసభల్లో ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో జరిగిన గోవాడ సభలో 1,287 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు.నర్సయ్యపేట సచివాలయంలో సర్పంచ్ ఉగ్గిన నాగబాబు అధ్యక్షతన జరిగిన సభలో 578 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఆశయంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలు కష్టాలు తెలిసిన వైఎస్సార్‌సీపీ పూర్తిస్థాయిలో మద్దతు పలకాలని ధర్మశ్రీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడిగ కాసు, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చైతన్య, మండలపరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజి, వైస్ ఎంపీపీలు బైన కుమారిఈశ్వరరావు, బుద్ద గంగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు డి.వెంకటరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, ఏసీఎస్ కన్వీనర్ పతివాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: సమస్యల పరిష్కారానికి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ తెలిపారు. మున్సిపాలిటీలోని రామారావుపేటలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్, ఆర్డీవో హెచ్.వి.జయరాం పాల్గొని లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 11 రకాల సేవలను ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, పార్టీ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపల్ కమిషనర్ కనకారావు, తహసీల్దార్ అన్నాజీరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెట్టపాలెంలో.. జగనన్న సురక్ష కార్యక్రమం పేద ప్రజలందరికీ వరంగా మారిందని జెడ్పీ సీఈవో పి.శ్రీరామ్మూర్తి అన్నారు. మండలంలో మెట్టపాలెంలో నిర్వహించిన జగనన్న సురక్షలో



సర్టిఫికెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

ఆయన మాట్లాడారు. ఇలాంటి సేవలు ఇంతకు ముందు ఎన్నడూ అందలేదన్నారు. 300 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుర్ల రాజేశ్వరి, ఎంపీడీవో జయమాధవి, సర్పంచ్ అర్జున్, సచివాలయ కన్వీనర్ తాతాజీ పాల్గొన్నారు.

గొలుగొండ: జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల గ్రామాల్లో ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ తెలిపారు. మండలంలో పప్పుశెట్టిపాలెం, గొలుగొండ గ్రామాల సచివాలయాల పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 754 మంది లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కసిపల్లి బుజ్జి, మాకిరెడ్డి విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీవిభాగం అధ్యక్షురాలు లోచల సుజాత, తహసీల్దార్ ఆనందరావు, ఎంపీడీవో డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

కె.కోటపాడు : ప్రజాహితమే ధ్యేయంగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. మండలంలో రొంగలి నాయుడుపాలెం, ఆర్.వై.అగ్రహారం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వీరు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు జరుగుతోందని చెప్పారు. రొంగలి నాయుడుపాలెంలో 359 మందికి, ఆర్.వై.అగ్రహారంలో 287 మందికి ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, సచివాలయాల మండల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, సర్పంచ్ పైల పైడితల్లమ్మ, ఎంపీటీసీ గొర్రుపోటు రామలక్ష్మి, వైఎస్సార్‌సీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు గొర్రుపోటు వెంకటరావు, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఎంపీడీవో శచీదేవి, డీటీ రమేష్, ఈవోఆర్డీ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి భీమరాజు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారునికి ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎంపీపీ జయమ్మ



మెట్టపాలెంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీ సీఈవో శ్రీరామ్మూర్తి

రావికమతం: మండలంలోని జెడ్.బెన్నవరం,గుడ్డిప గ్రామ సచివాలయాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. జెడ్.బెన్నవరంలో 1,175 ,గుడ్డిపలో 577 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.తహసీల్దార్ మహేశ్వరరావు, ఎంపీడీవో వెంకన్నబాబు, సర్పంచ్‌లు పెదిరెడ్ల రామలక్ష్మి,మలిచెట్ల గణేష్, గుమ్మాల గణేశ్వరరావు,సచివాలయ కన్వీనర్ చీతిన చిరంజీవి తదితర్లు పాల్గొన్నారు.

దేవరాపల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జగనన్న సురక్ష కార్యక్రమమని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. మారేపల్లి, వాకపల్లిలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మారేపల్లిలో 257 మందికి , వాకపల్లిలో 263 మందికి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అవుగడ్డ రామ్మూర్తినాయుడు, జెడ్పీటీసీ, బాబురావు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, మారేపల్లి సర్పంచ్ అవుగడ్డ కన్నతల్లి, ఎంపీటీసీ అవుగడ్డ రామదేవి, వెంకటరాజుపురం సర్పంచ్ దాసరి సంతోష్‌కుమార్, ఎంపీటీసీ గొరపల్లి భాస్కరరావు, ఎంపీడీవో సీహెచ్. సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, అవుగడ్డ కోటిపల్లినాయుడు, రొంగలి కన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాతవరం: మండలంలో సరుగుడు, మన్యపురట్లలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించి, లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి, ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, వైస్ ఎంపీపీ పైల సునీల్, తహసీల్దార్ ఎస్.ఎస్.వి. శ్రీనివాసనాయుడు, ఎంపీడీవో హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు, సర్పంచులు గంగరాజు, చింతల్లి తలుపులు తదితరులు పాల్గొన్నారు.



రొంగలినాయుడుపాలెంలో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న అనురాధ, జగన్‌మోహన్



జెడ్.బెన్నవరంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న తహసీల్దార్ మహేశ్వరరావు



మారేపల్లిలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం



సరుగుడులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ లక్ష్మణమూర్తి, మండల ప్రత్యేకాధికారి లక్ష్మి

చీడికాడ: మండలంలోని జైతవరంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎంపీపీ కురచా జయమ్మ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.వి.రాణి, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం ,సర్పంచ్ కోడూరి సత్యవతి,ఎంపీడీవో జయప్రకాష్, మండల సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మేలు జరుగుతోందని శంకరం సర్పంచ్ శోలం రమేష్ తెలిపారు. శంకరంలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 200 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పి.వి.రత్నం, ఎంపీటీసీ సభ్యురాలు తుర్రె సత్యవతి, ఉప సర్పంచ్ ఎ.దేవి పాల్గొన్నారు. అవురువాడ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ కిముడు మోదహైంద గుప్తేశ్వరి, ఎంపీడీవో మీనాకుమారి ఎంపీడీవో మీనాకుమారి, 180 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎంపీటీసీ సభ్యుడు కృష్ణం దొర, నాయకులు బన్నీ, కిముడు కోటి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



ముద్దుర్తిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

చోడవరం: అర్హులందరికీ పథకాలు మంజూరు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్నారు.ముద్దుర్తిలో బుధవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. స్థానిక సమస్యలను గ్రామ సర్పంచ్ కడిమి వెంకట్ ఎమ్మెల్యే ధర్మశ్రీ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, ఎంపీడీవో చైతన్య, హౌసింగ్ ఏఈ రమణమూర్తి, ఫ్లోర్ లీడర్ పల్లా సంతోష్ మణ, జిల్లా ప్రతినిధి పల్లా నర్సింగరావు, మండల బీసీసెల్ అధ్యక్షుడు మొల్లి సోమునాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ మలపురెడ్డి అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ మలపురెడ్డి దేముడమ్మ, సచివాలయ కన్వీనర్లు మోసూరి శ్రీనివాసరావు, అప్పలస్వామినాయుడు, చిమ్మిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరి



సదస్సులో మాట్లాడుతున్న డీఏవో మోహనరావు

మాకవరపాలెం: రైతులంతా ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహనరావు సూచించారు. మండలంలోని బయ్యవరంలో బుధవారం పైడిపాల, బయ్యవరం గ్రామాల రైతులకు విత్తనోత్పత్తి పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనోత్పత్తిలో తీసుకోవాల్సిన మెలకువలను వివరించి, నారుమడి యాజమాన్యంపై అవగాహన కల్పించారు. ఈ క్రాప్‌లో నమోదు చేయించుకోపోతే రాయితీలు, పంట నష్టం పొందే వీలుండదన్నారు. అనంతరం రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ శ్రీధర్‌రావు, కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సౌజన్య, విజేత వరిసాగు పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో చిరంజీవి, రాజాబాబు, సర్పంచ్ కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

పీఏసీఎస్ సభ్యులకు డివిడెండ్ పంపిణీ



డివిడెండ్ నగదును పంపిణీ చేస్తున్న పర్సన్‌ఇన్‌చార్జి రాము

మాడుగుల రూరల్ : కె.జె.పురం పీఏసీఎస్‌లో రుణాలు పొందిన సభ్యులకు డివిడెండ్‌ను బుధవారం పంపిణీ చేశారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి కాళ్ళ రాము సమక్షంలో కె.జె.పురం, వంటర్లపాలెం గ్రామాలకు చెందిన 2,983 మంది సభ్యరైతులు రూ.4.60లక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కాళ్ళ అప్పలనాయుడు, దండి విశ్వనాథ సన్యాసయ్యదొర, గ్రామ సర్పంచ్ జామి రమణబాబు, ఎం.కన్నబాబు, యల్లపు శ్రీనివాసరావు, దండి అప్పారావు, ఆడారి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

89 మందికి వైద్య సేవలు

కె.కోటపాడు : మండల కేంద్రం కె.కోటపాడులో చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల బుధవారం ఫ్యామిలీడాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 89 మందికి వైద్య పరీక్షలు చేయడంతో పాటు హైస్కూల్ విద్యార్థులకు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి.ఎస్.ఎన్.రాజు, ఏఎన్‌ఎం నళిని తదితరులు పాల్గొన్నారు.

వెటర్నరీ ల్యాబ్ తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న ఏడీ చిట్టినాయుడు

మాడుగుల రూరల్ : మండల కేంద్రం మాడుగులలోని వైఎస్సార్ ఇంటిగ్రేటెడ్ వెటర్నరీ ల్యాబ్‌ను మాడుగుల పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు చిట్టినాయుడు బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, రోజూ ఎన్ని రక్త, పేడ, పాల నమూనాలను పరీక్ష చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకూ లేబ్‌లో 110 పేడ, 30 పాల, 9 రక్త నమూనాలను పరీక్షించినట్టు ఏడీకి ల్యాబ్ టెక్నీషియన్ వివరించారు.

విద్యుత్ స్తంభాల లోడుతో వెళ్తున్న లారీ బోల్తా



తెనుగుపూడి గురుకుల విద్యాలయం సమీపంలో ప్రమాదానికి గురైన లారీ

దేవరాపల్లి: విద్యుత్ స్తంభాల లోడుతో వెళ్తున్న ఓ లారీ మండలంలోని తెనుగుపూడి గురుకుల విద్యాలయం సమీపంలో బోల్తా పడింది. తారువలో సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం విజయనగరం నుంచి విద్యుత్ స్తంభాలను తరలిస్తుండగా ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి లారీ బోల్తా పడింది. లారీలో ఉన్న డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు. క్రేన్ సహాయంతో లారీని బయటకు తీశారు.

గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్‌కు అనుమతి ఇవ్వొద్దు



తహసీల్దార్ వరహాలుకు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

రోలుగుంట: కొమరవోలులో పొలాల మధ్య ఎల్‌పీజీ గ్యాస్ ఫిల్లింగ్ యూనిట్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వవద్దని స్థానిక రైతులు బుధవారం తహసీల్దార్ వరహాలును కోరారు. సర్వే నంబర్ 97లో గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఓ వ్యక్తి యత్నిస్తున్నారని వారు తెలిపారు. ఇక్కడ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేస్తే పంటలకు నష్టం ఏర్పడుతుందని, అందువల్ల అనుమతి ఇవ్వవద్దని వారు కోరారు.

156 మందికి వైద్య సేవలు

మాడుగుల:శంకరంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ నిర్వహించారు. కేజే పురం పీహెచ్‌సీ వైద్యధికారి డాక్టర్ కె. లీలాప్రసాదు ఆధ్వర్యంలో 156 మందికి వైద్యసేవలు అందించారు. సీజనల్ వ్యాధులు, కండ్ల కలక నివారణపై అవగాహన కల్పించారు. పాఠశాల, అంగన్‌వాడీలను సందర్శించి పలు సూచనలు చేశారు.

వైఎస్సార్‌సీపీ విజయమే ధ్యేయంగా పనిచేయాలి

● ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: వైఎస్సార్‌సీపీ విజయం, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండో సారి మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే ధ్యేయంగా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. చిన అప్పనపాలెంలో డీసీసీబీ మాజీ డైరెక్టర్ కోవెల జనార్దనరావు మామిడితోటలో బుచ్చెయ్యపేట మండల వైఎస్సార్‌సీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ధర్మశ్రీ మాట్లాడుతూ అవినీతికి



సమావేశానికి హాజరైన పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,కార్యకర్తలు

తావు లేకుండా పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోవసారి ముఖ్యమంత్రిగా చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

'గడపగడపకు' విజయవంతంపై హర్షం

బుచ్చెయ్యపేట మండలంలోని 35 పంచాయతీల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడంతో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలకు, యువకులకు అభినందనలు తెలిపారు. కష్టపడిన అధికారులు,వలంటీర్లు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రూ.4.40 కోట్లు మంజూరు చేయడంతో జోరుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఈ నెల 20వ తేదీతో నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తవుతుందన్నారు. గురువారం చోడవరంలో ముగింపు సభ, 30న చోడవరం జూనియర్ కాలేజీలో నాలుగు మండలాల కార్యకర్తల సమక్షంలో అభినందన సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి,జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపీ తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్యకర్తల సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె. అచ్చింనాయుడు,ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి, వైస్ ఎంపీపీలు దొండా లలితా నారాయణమూర్తి, గొంపా చినబాబు, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి దొండా సన్యాసిరావు,ఎల్లపు గోవింద తదితర్లు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

● గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం: పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీ 9వ వార్డు రామారావుపేటలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వినాయక ఆలయంలో పూజలు నిర్వహించారు. వార్డు వాసులు, ప్రజలు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్లను అందించి ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మున్సిపాలిటీలో 11 సచివాలయాల్లో పూర్తయిందన్నారు. సచివాలయంలో పరిధిలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి ఒక్కొక్క సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున మంజూరు చేసినట్టు చెప్పారు. మరో 30 ఏళ్లపాటు సీఎంగా



లబ్ధిదారులకు బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్‌చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ టౌన్ అధ్యక్షుడు ఏకా శివ, కౌన్సిర్లు వీరమాచినేని జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు షేక్‌ఉన్నీషా బేగం, అర్జున్, మున్సిపల్ సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, కోఆప్షన్ సభ్యులు షేక్‌రోజా పార్టీ నాయకులు లోకవరపు శారద, అన్నపూర్ణ తదితర్లు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక సాయంతో సీసీ కెమెరాల ఏర్పాటు



హెచ్‌ఎం పద్మావతి సమక్షంలో సీసీ కెమెరాలను అమర్చిన పూర్వ విద్యార్థులు

కె.కోటపాడు : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984-85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈమేరకు రూ.22వేల నగదు సమీకరించి నాలుగు కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిరికి రామకృష్ణ, బండారు శివకాశీబాబు, సూరిశెట్టి ఈశ్వరరావు, కాకి వెంకటరావు, నీలి శ్రీనివాసరావు, పల్లా అచ్చిబాబు, ఉపాధ్యాయులు బోకం ఎర్రునాయుడు, మురళీకృష్ణ, మల్లాది కామేశ్వరరావు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న పూర్వ విద్యార్థులను హెచ్‌ఎం పద్మావతి అభినందించారు.

మహిళా రైతులకు విత్తనాల పంపిణీ



విత్తనాలు పంపిణీ చేస్తున్న ప్రకృతి సేద్యం సిబ్బంది



మహిళలకు విత్తనాలు పంపిణీ చేస్తున్న అధికారులు

మాకవరపాలెం: మహిళా రైతులకు ఆకుకూరలు, కాయగూరల విత్తనాలను పంపిణీ చేశారు. ప్రకృతి సేద్య విభాగం ఆధ్వర్యంలో కిచెన్ గార్డెన్ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం మండలంలోని నారాయణరాజుపేటలో మహిళా రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఆరోగ్యవంతమైన పంట చేతికి వస్తుందని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అరుణ్‌కుమార్, సుదర్శన్, మంగ రైతులకు వివరించారు.


ఆకుకూరల విత్తనాల పంపిణీ

రావికమతం: కొండెంపూడి కృషీ విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మత్స్యవానిపాలెం గ్రామంలో మహిళా రైతులకు ఆకు కూరలు,కూరగాయల విత్తనాలను బుధవారం పంపిణీ చేశారు. పెరటి తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం, మహిళల్లో రక్తహీనత నివారణకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు కృషీ విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సౌజన్య, స్రవంతి,కిషోర్,శంకరరావు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తిరుమలరావు,గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా కిచెన్‌గార్డెన్‌పై మహిళా రైతులకు అవగాహన కల్పించారు.

రోలుగుంట: మండలం శరభవరం గ్రామంలో మహిళా రైతులకు బుధవారం ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ దేవి కాయగూరలు, ఆకు కూరల విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం ప్రకృతి సాగుపై అవగాహన కల్పించారు. ఆ శాఖ నుంచి మోడల్ మేకర్ రామకృష్ణ , మోదినాయుడు, సాంబమూర్తి, భవాని, సుజాత, మంగ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం చొరవతో జేడీ పేట రోడ్డు నిర్మాణం

● వైస్ ఎంపీపీ రాజారామ్



మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రాజారామ్ తదితరులు

మాడుగుల: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో మండలంలో 40 గ్రామాల రహదారి కష్టాలు తీరుతున్నట్టు వైఎస్ఎంపీపీ తాళ్ళపురెడ్డి వెంకటరాజారామ్ తెలిపారు. జమ్మాదేవిపేట గ్రామంలో పది గ్రామాల సర్పంచ్‌లతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటరాజారామ్ మాట్లాడారు. జేడీపేట గ్రామానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకు ఈ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరారని చెప్పారు. వెంటనే స్పందించిన ముత్యాలనాయుడు 9.60 కిలోమీటర్ల రహదారిని నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. 48 గంటల్లో పనులు కూడా ప్రారంభమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్యవరం ఎంపీటీసీ తలారి అప్పారావు, సర్పంచ్‌లు కొసిరెడ్డి కృష్ణమూర్తి,నేమాల గురువునాయుడు, తాళ్ళపురెడ్డి రాంబాయి రాంబాబు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జ్ బొద్దపు భాస్కరరావు, సోమన్నదొర, వైఎస్సార్‌సీపీ నాయకుడు గోకేడ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అనకాపల్లి రూరల్: ఖాతాదారులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం అనకాపల్లి గుండాల కూడలిలోని ఒక ప్రైవేటు భవనంలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల సైబర్ నేరాలు పెరిగిపోయాయని,



ఖాతాదారులకు అవగాహన కల్పిస్తున్న గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు

ఖాతాదారులంతా వీటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆధార్ బయోమెట్రిక్ వివరాలను మై ఆధార్ యాప్ లేదా యూఐడీ వెబ్‌సైట్ ద్వారా లాక్ చేసుకోవాలని సూచించారు.

128 మందికి నేత్ర వైద్య పరీక్షలు



కంటి వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

బుచ్చెయ్యపేట: స్థానిక కోఆపరేటివ్ భవనంలో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరంలో 128 మందికి నేత్ర వైద్య పరీక్షలు చేశారు. పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి సుంకరి శ్రీను, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు శిబిరాన్ని ప్రారంభించారు. విశాఖకు చెందిన శంకర్ ఫౌండేషన్ వైద్యులు హరిచందన్, క్యాంప్ కోఆర్డినేటర్ అరుణ్‌కుమార్, సిబ్బంది వైద్యసేవలందించారు. 55 మందికి దృష్టి లోపం ఉండడంతో ఆపరేషన్లు చేసేందుకు విశాఖ తరలించారు.